కథ

# ఓ సంధ్య కథ

మంచితనం, మానవత్వం రూపుదాలిస్తే అది రవితేజేనని స్టాఫ్ అభిప్రాయం.


అంత మంచి బాస్‌తో కలిసి పనిచేయటం వాళ్ళ అదృష్టమనుకొంటారు.

ఎలాంటివారినైనా తన మంచి మాటలతో ఇట్టే లొంగదీసుకునే నేర్పు అతనొక్కడికే సాధ్యం.

ఎప్పుడూ చిరునవ్వుతో కన్పించే అతని మొహం ఎదుటివారి మనసులనిట్టే కొల్లగొట్టేస్తుంది. అలా శాంతిగా మరెంతో ప్లెజెంట్‌గా కన్పించే ఆఫీసర్‌ని వాళ్ళంతకు ముందెప్పుడూ చూడలేదనే చెబుతారు. పంచ పాండవుల్లో ధర్మరాజు అజాతశత్రువంటారు. అలా ధర్మరాజుకి మారు పేరే ఈ రవితేజ అని అనడంలో అతిశయోక్తి లేదు.

ఇలా ప్రతీవారి మదిలోనూ అతనిపట్ల సద్భావం ఉంది.

అలాంటి రవితేజ, కొత్తగా వచ్చిన సంధ్య మీద చిర్రుబుర్రులాడటం స్టాఫ్‌కి కొరుకుడుపడని విషయమయింది. ఆమె రాకపోకల విషయమై- బిహేవియర్ విషయమై అతను కామెంట్స్ చేయడం వారిని ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది. సంధ్య మీద అతడు అకారణంగా కోపం ప్రదర్శించడం వారికి మింగుడుపడకుండా ఉంది. అలాగని నిజంగా సంధ్య ప్రవర్తన అలా ఉందా అంటే లేదు. ఒకరితో వేలెత్తి చూపించుకునేలా ఆమె ప్రవర్తించడం లేదు. 'ఎన్నడు అలగని ధర్మరాజు అలిగెనేని' అన్నట్లు ధర్మరాజు లాంటి రవితేజ అసహనానికి లోనుకావటం స్టాఫ్‌లో అనుమానాన్ని రేకెత్తిస్తోంది మధ్య. కానీ వీటన్నింటికీ అతీతంగా, సంధ్య ఏమీ పట్టించుకోకుండా తనదైన ధోరణిలో అందరితో నవ్వుతూ-కలసిపోతూ ఉండటం కూడా వారికి ఆశ్చర్యకరంగానే ఉంది. ఆయన మీద మీరు పై ఆఫీసర్స్‌కి కంప్లైంట్ చేయండని ఎవరన్నా చెప్పినా, చెవినపెట్టని సంధ్య కూడా ప్రశ్నార్థకంగా ఉంటోంది. ఇక ప్రస్తుత కథలోకి వస్తే... ఆరోజు కాబిన్‌లో కూర్చున్న రవి



తేజ చాలా అసహనంగా ఉన్నాడు. గ్లాస్ డోర్ గుండా సంధ్యా, రామంలు నవ్వుకుంటూ మాట్లాడటం కన్పిస్తూంటే మరింతగా కోపం ముంచుకొస్తోంది. మండే గాయం మీద కారం రాసినట్లు, అప్పుడే సంధ్య రామం తలపై మొదుతూ ఏదో చెప్పడం, సారీ అన్నట్లుగా అతడు చెంపలు వాయించుకోవటం గమనించి బెల్ నొక్కి ప్యూన్‌ని పిలిచి, సంధ్యని పిలిచాడు. ఆఫీస్‌లో ఎలా బిహేవ్ చేయాలో అరగంట పాటు ఆమెకి క్లాస్ తీసుకున్నాడు.

సంధ్య ఏడుస్తూ బైటకొస్తుందన్నట్లుగా మిగిలిన స్టాఫ్ ఎదురుచూశారుగానీ ఏమీ జరగనట్లే, అతి మామూలుగా వచ్చి మళ్ళీ తన పనిలో లీనమయిన సంధ్యను చూస్తే మతిపోయింది వారికి. సంధ్య ఏమీ జరగనట్లు ఉండటం, తనపట్ల చూపిస్తున్న నిర్లక్ష్యంగా భావిస్తున్న రవితేజ మరింత రగులుకుపోయాడు. కనీసం ఆమె కన్నీళ్ళు చూసినా అతనికి కొంత ఊరటగా ఉండేదేమో.

సంధ్యతో బాగా చనువుగా ఉండే రాణి, ఇక ఆగలేక లంచ్‌టైమ్‌లో అడిగింది. "రవితేజగారెందుకు నీ విషయంలో ఇలా ప్రవర్తిస్తున్నారు" అని. బదులుగా

వాలి హిరణ్మయీదేవి

నవ్వేసింది సంధ్య.

"ఒకొక్కరు తమ కోపాన్ని ఒక్కోవిధంగా ప్రదర్శిస్తారు. ఈయన పద్ధతిది కాబోలు. ఎన్ని అనాలనుకొంటున్నారో అననీ. అలా అనడం వల్ల అతనికి తృప్తి కలుగుతుందేమో పాపం. ఆ తృప్తికి అతన్నెందుకు దూరం చేయాలి" అన్నది. ఎవరైనా చిన్నమాటంటేనే పడని సంధ్య, అలా మాట్లాడటం రాణికి మరింత ఆశ్చర్యాన్ని కల్గించింది.

ఒకసారి సంధ్య రాలేనని ఫోన్ చేసి చెప్పింది. ఆ మరునాడూ వీలుపడక లీవ్ లెటర్ రాసి పంపింది. ప్యూన్ అజాగ్రత్త వల్ల లీవ్ లెటర్ రవితేజ టేబుల్ మీదకు రాలేదు. దానికెంతో పెద్ద రాద్ధాంతం చేసి 'మెమో' పంపించాడు రవితేజ. సంధ్య దానికీ చలించలేదు.

అది చూసి ఆగలేక "రామంగారూ! మనకి రవితేజ గారి నేచర్ తెలుసు. ఇటు సంధ్య నేచరూ తెలుసు. ఇద్దరూ మంచివాళ్ళే. కానీ మరేంటి? ఇలా ఉప్పు-నిప్పు వ్యవహారంలా ఉందేంటి? వాళ్ళు ఇలా ప్రవర్తించడం నాకస్సలు మింగుడుపడటం లేదు. మీకు సంధ్యావాళ్ళు దూరపు బంధువులన్నారు గదా, మీరైనా మధ్యవర్తిత్వం చేయొచ్చుగా" అంది రాణి.

"మనం మధ్యలో కల్పించుకోకపోవడమే ఉత్తమం" అన్నాడు రామం.

"అదేంటి?"

"సంధ్య నాకు అక్క వరుసవుతుంది. కాలేజీ రోజుల్లో సంధ్యా-రవితేజల మధ్యనున్న పరిచయం పెళ్ళివరకూ దారితీసింది. మరే కారణాల వల్లనో పెళ్ళి రద్దయింది. ఆ తర్వాతేం జరిగిందో నాకు తెలీదు. సంధ్య పెళ్ళి చేసుకొని వైజాగ్ వెళ్ళడం తెలుసు. మళ్ళీ ఇన్నేళ్ళకు ఇలా మన ఆఫీసులో ప్రత్యక్షమైంది. మాకూ-వాళ్ళకి అంతగా చనువూ లేదు. రాకపోకలూ లేవు. తనకై తనుగా చెబితేనే మా బంధుత్వం గురించి తెలిసింది నాకు. తనెంత చనువుగా మాట్లాడినా హద్దులు దాటదు-దాటనివ్వదు. అందుకే వారి పర్సనల్ మాటర్‌లో జోక్యం కల్పించుకోవటమెందుకనే మౌనం వహించాను" అన్నాడు రామం. దాంతో రాణీ మిన్నకుండిపోయింది.

* * *

"ఏంటండీ..ఏమీ ప్రాబ్లెం? అలా ఉన్నారేం?" కణతలు నొక్కుకుంటున్న రవితేజని అడిగింది సరళ.

"అబ్బే ఏమీలేదు. కాస్త తలనొప్పి అంతే" అన్నాడతను. ఆఫీసు విషయాల్ని-లావాదేవీలను ఆఫీస్‌లోనే మరిచి-ఇంటికొస్తాడతను. అలాంటిది మొదటిసారిగా భార్యతో అలా అడిగించుకోవటం గిల్టీగా అన్పించింది. అందుకు కారణమయిన సంధ్య గుర్తొచ్చి, మనసులోనే పళ్ళు నూరుకున్నాడు.

"భోం చేద్దామా సరళా" ఫ్రెష్షయి వచ్చిన రవితేజను చూసి, "మీకూ ఆకలిగా ఉంటే వడ్డించండి" అంది.

"సారీరా! పొద్దుట వండిన కూరే ఉంది. ఇప్పుడే దన్నా చేయనా" ఆమె తల నిమురుతూ అడిగాడు.

"ఏమీ వద్దులెండి పొద్దుటిదే చాలు" అని ఆమె అన్నా, వేడి వేడిగా పప్పు చేసి తీసుకొచ్చాడు-అప్పడాల తోబాటూ.

ఇద్దరికీ పళ్ళాల్లో అన్నీ వడ్డించి, ప్లేట్ ఆమె చేతికందించాడు. దాన్నందుకుంటూ "ఎంత చెప్పినా వినరు? ఇలా ప్రొద్దుటా రాత్రి చేతులు కాల్చుకోడమెందుకు? ఓ వంటమనిషిని పెట్టండి అంటే వినరు. మీచేత ఇలా సేవలు చేయించుకోవడం నాకెంత బాధని కల్గిస్తుందో అర్థం చేసుకోరేం?" బాధగా అంది సరళ. ఆమెవంక దీర్ఘంగా చూస్తూ నిశ్వసించాడు రవితేజ.

"నువ్విలా అయిపోవడానికి నేనే కారణం- నా తప్పుకి ప్రాయశ్చిత్తంగానైనా నాకిలా సేవలు చేసే అవకాశాన్నియ్యి. ఇక వంట మనుషులూ-పనిమనుషులూ మన మధ్య వద్దు- వారిద్వారా మనింటి విషయాలు అందరికీ తెలీడం నాకిష్టం ఉండదని నీకు తెలుసుగా"

"తెలుసు-కానీ మీరన్ని పనులూ చేస్తూంటే ఇలా చూస్తూ కూర్చోడం నాకు బాధగా ఉంది"

"ఏం- నేనే నీ పరిస్థితిలో ఉంటే చేసేదానివి కాదా-బాధపడేదానివా?" ఆపేక్షగా, ఆమె చేతిని నిమురుతూ అన్నాడు రవితేజ.

"మీతో మాట్లాడి గెలవలేను బాబూ" అందామె. భోజనం ముగించి వంటిల్లు సర్ది వచ్చాడు రవితేజ.

"ఇదుగో టాబ్లెట్స్ వేసుకో" అంటూ టాబ్లెట్స్, మంచినీళ్ళు అందించాడు.

"నిన్న తెచ్చిచ్చిన నవల కంప్లీట్ చేశావా? ఎలా ఉంది? ఆ కథ చెప్పుమరి" అంటూ మంచానికి దగ్గరగా ఈజీ చైర్ లాక్కొని కూర్చున్నాడు రవితేజ.

వారికది అలవాటు. తను చదివిన కథ గురించో, వ్యాసం గురించో, నవల గురించో ఆమె నిద్రొచ్చేంతవరకూ చెప్పటం, ఇతను వినటం, ఒక్కోసారి కొత్తకొత్త పాటల కాసెట్స్ తెచ్చుకుని ఇద్దరూ వినడం, దానిగురించి చర్చించుకోవడం, అవేమీ లేకపోతే రేడియో పెట్టుకొని, ఛాయాగీత్ పాటల్ని వినటమో, టీవీలో మంచి ప్రోగ్రామ్స్ వస్తే చూడటమో చేస్తుంటారు.

రవితేజ, ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేని రోజుల్లో 'అద్దె తక్కువ' కదాని మిద్దెమీదున్న రూమ్ అద్దెకు తీసుకొన్నాడు. మిద్దె చుట్టూ గోడ కట్టించలేదు ఇంటి ఓనర్స్-ఓరోజు పాలవాడి కేక విని, నిద్రకళ్ళతో గభాలున వచ్చేసిన సరళ పైనుండి పడిపోవటంతో కాలు విరిగిపోయింది. వెన్నుకు గాయమైంది. బతికి బట్టకడుతుందన్న ఆశ లేని ఆమెను కంటికిరెప్పలా చూసుకొని పునర్జన్మనిచ్చాడు రవితేజ. ఆ తర్వాతే అతనికి ఉద్యోగం రావటం, హోదా పెరగడం సంభవించాయ్.

ఎందరెన్ని రకాలుగా చెప్పినా, మరో పెళ్ళిమాట తలపెట్టకుండా సరళకి తనే అన్ని సేవలూ చేస్తూ, పసిపిల్లలా చూసుకొంటున్నాడు రవితేజ.


తన అసమర్థత వల్లనే, అజాగ్రత్త వల్లనే, ఆమె అవిటిదైపోయిందన్నదే అతని ప్రగాఢ నమ్మకం. ఆమెకేలోటు తెలీకుండా చూడాలని నిర్ణయించుకొన్నాడప్పుడే.

"పసి పిల్లలు లేకపోవడం నీకు బోరని కల్గిస్తోంది. ఒక అనాథను తెచ్చి పెంచుకుందాం" అన్నాడొకసారి.

"ఏం? నాకు చేసే సపర్యలు సరిపోవటం లేదా? మీకు నేను, నాకు మీరు చాలు" అంది సరళ.

## మనీషా కొత్త ఫ్రెండ్

**నిన్న మొన్నటి వరకు ప్రశాంత్ చౌదరి అనే ఆసామీతో చెట్టాపట్టాలేసుకు తిరిగిన మనీషా కొయిరాలాకి ఇప్పుడు కొత్త ఫ్రెండ్ దొరికాడంటున్నారు బాలీవుడ్ జనాలు. ఆస్ట్రేలియాకి నుంచి వచ్చిన ఈ శాల్తీతో మనీషా తరుచూ పార్టీలకీ గస్త్రాలకీ మంచి హుషారుగా వస్తోందిట. దాంతో ఆమె కొత్త ఫ్రెండ్‌పై నలుగురి దృష్టి పడుతోంది. ఈ దోస్తానా ఎన్నాళ్లో కదా!**



'నిజమే- తను కాన్‌సెన్‌ట్రేట్ చేయలేకపోవచ్చు' అనుకొంటూ, ఆ కోరికకు మంగళం పాడేశాడు. పెళ్ళైన ఐదేళ్ళూ ఏం సుఖపడ్డాడో- ఆ తర్వాతనుండీ ఈ జీవితానికే అలవాటు పడిపోయాడు.

"ఏంటి సరూ! ఏదో దీర్ఘాలోచనలో పడ్డావ్" అన్న రవితేజ మాటలతో ఈ లోకంలోకి వచ్చింది సరళ.

"భార్య రోగిష్టిది కాగానే, భర్త వదిలించుకొంటాడు. కొత్త జీవితం కొనసాగిస్తాడు- నేను చదివిన కథల్లో. మీరు మాత్రం అలా చేయటం లేదు. జీవితాంతం నన్ను భరిస్తూ ఆనందానికి దూరమవుతున్నారు" అంటూ నిట్టూర్చింది.


"నేను వేరే పెళ్ళి చేసుకున్నా సుఖంగా, ఆనందంగా ఉండలేను సరూ. అదెప్పటికర్థం చేసుకుంటావో-చాలా పొద్దుపోయింది. ఇక పడుకో" అంటూ ఆమెకు దుప్పటి కప్పాడు రవితేజ.

* * *

లేనిపోని వర్క్ కేటాయించి ఇంకో గంట లేట్‌గా ఆమె ఇంటికి వెళ్ళేలా చేశాడు.

రోజులు గడుస్తున్నకొద్దీ అతని హరాస్‌మెంట్ ఎక్కువవుతూ వచ్చినా-సంధ్య ఎలాంటి ఫీలింగ్‌నూ కన్పించనీయకుండానే నెట్టుకువస్తోంది.

ఓ ఆదివారం మార్కెట్‌కెళ్ళిన రవితేజకు, పిల్లలతో షాపింగ్ చేస్తున్న సంధ్య కన్పించింది "అమ్మా అది కావాలి-ఇది కావాలి" అంటూ వేధిస్తున్న పిల్లలకు నచ్చజెబుతూ, వారిని ముద్దులాడుతూ షాపింగ్ చేస్తున్న సంధ్య నిండుగా పూచిన అందమైన పూలతో ఉన్న లతలా కన్పించింది. తన పిల్లలకు తల్లిగా మారాల్సిన మనిషి అలా పరాయి పిల్లలకు తల్లిగా కన్పించడం, మనసులో ముల్లుతో పొడిచినట్లైంది. తనకు దూరమైనా, భర్తతో-పిల్లలతో ఆమె ఆనందంగా ఉంది. తను




మాత్రం పసిపాప బోసినవ్వులకు దూరమై, అవిటి భార్యతో అగచాట్లు పడుతున్నాడు. అలా అనుకోగానే సంధ్య మీద అకారణంగా కోపం ముంచుకువచ్చింది. పర్యవసానంగా ఆమెకు వైజాగ్‌కి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లుగా ఆర్డర్స్ అందాయ్. 'దగ్గర్లో ఉన్న ఊరికి చేస్తే 'అప్ అండ్ డౌన్' చేసైనా పిల్లలను చూసుకుంటుంది. ఇప్పుడు వాళ్ళని వెంటనే స్కూల్ మాన్పించలేదు. వైజాగ్‌లో చేర్పించనూ లేదు. ఈ పనిష్మెంట్ ఆమెకు ఉండాల్సిందే' అనుకుంటూ. మొదటిసారిగా ఆమె, అతని ఛాంబర్‌లోకి వెళ్ళి ట్రాన్స్‌ఫర్‌ని కాన్సిల్ చేయమని రిక్వెస్ట్ చేసినా మొండికేశాడు. ఆమె ఒక్కతే వైజాగ్ వెళ్ళిందని తెలిసి, పైశాచికానందం పొందాడు- మనసు తప్పని ఘోషిస్తున్నప్పటికీ.

"లేత గులాబీ చీరెలో గులాబీపూవులా ఉన్నావ్. కొత్తచీర కట్టావంటే ఏదో విశేషం ఉండే ఉంటుంది. విషయం ఏంటి?" సరదాగా అడిగింది రాణి.

"ఇవాళ నా పుట్టినరోజు. మా అమ్మ పోరు పడలేక కొత్తచీర కట్టుకొన్నానంతే" అంది సంధ్య ఎటో చూస్తూ. తన పుట్టినరోజు వస్తే రవితేజ ఎంత హడావుడి చేసేవాడో గుర్తొచ్చి మనసంతా వికలం అయింది. 'ఏంటో బూడిదలో పోసిన పన్నీరయింది జీవితం' అనుకుంది.

ఆమె ముఖంలో కమ్ముకున్న విషాదచ్ఛాయలు చూస్తూ-మరి మాటలు పొడిగించలేదు రాణి.

రవితేజ ఆఫీస్‌లోకి అడుగుపెట్టాగానే సంధ్యని చూశాడు. ఆరోజు ఆమె పుట్టిన రోజన్న సంగతి అతనికి గుర్తుంది. అతని నుండి ఆమె కూడా గ్రీటింగ్స్ నాశించలేదు. అందరితోబాటూ అతనికీ స్వీట్‌నివ్వబోతే "నేను స్వీట్స్ తినను" అంటూ ఖచ్చితంగా నిరాకరించాడు. అదే వేరేవారి విషయంలో చిన్నముక్క తుంచి నోట్లో వేసుకోవడమో, పొలైట్‌గా రిజెక్ట్ చేయడమో చేసేవాడు. ఆ సాయంత్రం 'త్వరగా వెళ్ళాలని' పర్మిషన్ అడిగితే,

* * *

రోజులు చకచకా గడుస్తున్నాయ్.

"ఏవండీ! ఈసారి సెలవులకు మనం అరకు వేలీకి వెడదామా" అడిగింది సరళ.

రొటీన్‌తో విసిగి ఉన్న రవితేజ, అందుకు వెంటనే అంగీకరించాడు. తమ పెళ్ళయిన కొత్తల్లో వెళ్ళిన అరకు అంటే అతనికెంతో ఇష్టం. ఆనాటి మధురానుభవాలను మళ్ళీ నెమరువేసుకొంటే, మళ్ళీ కొత్త శక్తి వచ్చినట్లుగా ఫీలవుతాడతను. తనొక్కడే అయితే అప్పటికప్పుడు వెళ్ళొచ్చు. వెళ్ళేది సరళతో కాబట్టి ముందుగా ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవలసి వుంటుంది. అవన్నీ చేసుకొనేసరికి వారం గడిచింది.

అరకు వేలి అందాలను చూసి పరవశించిపోతున్న సరళను చూస్తే మనసంతా తృప్తితో నిండిపోయింది. విహార యాత్రలు-విజ్ఞానయాత్రలు కనీసం సంవత్సరానికి ఒక్కసారైనా చేస్తేనే మనిషి జీవితం చైతన్యవంతంగా ఉంటుంది అనుకొన్నాడు.

ఒకటి రెండుచోట్ల కాస్త అడ్జస్ట్ చేసుకోవలసిన పరిస్థితి వచ్చింది. కొత్త ప్లేస్ కావడం వల్ల- ఆమాత్రం దానికే సరళ విసుక్కొంటుంటే, పాపం పిల్లలతో సంధ్య ఆ కొత్త ప్రదేశంలో ఏయే ఇబ్బందుల్ని ఎదుర్కొంటోందో అనుకున్నాడు మొదటిసారి. మళ్ళీ అంతలోనే- ఆ మాత్రం శిక్ష- ఆ మనిషి అనుభవించాల్సిందే అనుకున్నాడు.

బొర్రాకేవ్స్ చూసి సరళను హోటల్‌లో దింపి, ఫ్రూట్స్ కొందామని వెళ్ళాడు రవితేజ. ఇంతలో ఓ అరవై ఐదేళ్ళ వృద్ధుడు దగ్గరికొచ్చి "బాబూ! మీరు రవితేజ కదూ" అనడిగాడు.


"ఆ అవును. మిమ్మల్నెక్కడో చూసినట్లుంది గానీ.. సారీ గుర్తుకు రావడం లేదు" అన్నాడు రవితేజ.

"నాపేరు వెంకట్రావ్- మా అమ్మాయి సంధ్యా-మీరూ..."

అతడేదో అనబోతూంటే అసహనంగా "సారీ పనుంది- వెళ్ళాలి" అన్నాడు. వెంటనే అతడు రవితేజ చేతులు పట్టుకొని "నన్ను క్షమించాలి. అప్పుడు ఛాదస్తం కొద్దీ కులం వేరంటూ మీ పెళ్ళికి అభ్యంతరం చెప్పాను. మిమ్మల్ని తప్ప మరొకర్ని పెళ్ళాడను అన్న సంధ్యను ఈ పాపిష్టి చేతులతో వాతలు తేలేలా కొట్టాను. మా ఆవిడ బావిలో దూకుతానంటూ బెదిరించింది. దాన్నీ లెక్కచేయలేదు. కానీ నా రెండో కూతురు పెళ్ళికాకుండానే తల్లి కాబోతుందని తెలిసి దాని

## నో పర్సనల్ ప్లీజ్!

యూత్‌ఫుల్ హీరో సిద్ధార్థ పర్సనల్ విషయాలు తెలుసుకోవాలని చాలామందికి వుంటుంది. కానీ అతను మాత్రం తన వ్యక్తిగత సంగతుల్ని వీలైనంత రహస్యంగానే వుంచుకోవాలనుకుంటాడట. 'అసలు నా పర్సనల్ విషయాలు జనాలకి ఎందుకు? నా టాలెంట్ వారికి నచ్చితే చాలు కదా' అనేది అతని ప్రశ్న. తన గురించి (పర్సనల్ సంగతులు) జనాలకి ఎంత తక్కువ తెలిస్తే అంతగా తనకి మేలు- అనే ఫార్ములా సిద్ధార్థదట.



## కామ్న ఆశావాదం!

ప్రేమికులు సినిమా ద్వారా తెలుగు తెరకి వచ్చిన కామ్న జెఠ్మలానీ ఆ తర్వాత 'రణం' సినిమా సక్సెస్‌తో టాలీవుడ్‌లో తనకో గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా 'సామాన్యుడు' సినిమాలో తన గ్లామరస్ పోజులతో మరింత చేరువైందని చెప్ప వచ్చు. తనకి తెలుగులో మరిన్ని మంచి అవకాశాలు వస్తాయనే గట్టి నమ్మకం తన కుందని చెబుతున్న కామ్న ఆశ తీరాలనే అనుకుందాం.

జీవితం చక్కదిద్దడానికి, దీని జీవితాన్ని పణంగా పెట్టింది" తనకు తెలీని సంగతి బైటపడేసరికి రవితేజ ఆశ్చర్యపోతూ-

"ఎలా? అసలేం జరిగింది?" అన్నాడు.

"చెల్లెలి పెళ్ళి విషయం మాట్లాడ్డానికి వెళ్ళిన మమ్మల్ని నాల్గు లక్షలు కట్నం అడిగారు. ఎంత ప్రాధే యపడ్డా వాళ్ళు కరగలేదు. దాంతో ఆత్మహత్య ప్రయత్నం చేయబోయింది నా రెండో కూతురు. అది చూసి నా భార్యకు హార్ట్ ఎటాక్ వచ్చింది. వారిద్దర్నీ కాపాడుకోవటానికే, భార్యను కోల్పోయిన నా బావమ రిదిని పెళ్ళాడింది. అతడి దగ్గరి నుండి తీసుకొన్న డబ్బుతో నా రెండో కూతురు పెళ్ళి చేసి, నా భార్యకి ప్రాణదానం చేసింది. నా బావమరిదికి, దానికీ పదిహే నేళ్ళ వయోబేధం. అతడి ఇద్దరి పిల్లలకు మనస్ఫూర్తిగా తల్లయింది. అతడు ఆపరేషన్ చేయించుకొన్నాడని, తను ఇక జన్మలో తల్లిని కాలేనని తెలిసీ అది అంత త్యాగానికి సిద్ధపడింది. ఇంత చేసినా, దాని జీవితం బూడిదలో పోసిన పన్నీరు చందమయింది. ఆస్తి కోసం మా నాన్నని వల్లో వేసుకొన్నావని ఆ పిల్లలు అభాండా లేస్తే, అతని మరణాంతరం ఆ ఆస్తిని వాళ్ళకే విడిచిపెట్టి వచ్చేసింది.

నా రెండో కూతురు కవల పిల్లల్ని కని చచ్చిపోతే, ఆ పిల్లలకు కన్నతల్లయింది. వాళ్ళని పోషించుకోడానికి నానా తిప్పలు పడి ఉద్యోగస్థురాలయింది. మిమ్మల్ని ద్దర్నీ విడదీసిన పాపం నాది. అందుకు శిక్ష అనుభవిస్తు న్నది మాత్రం-అందరి మంచినీ కోరిన నా సంధ్య" అన్నాడతను ఆవేదనగా.

చలించిపోయాడు రవితేజ.

"పరిస్థితి ఇలా వచ్చింది అని ఒక్కమాట నాతో చెప్పలేదు" అన్నాడు నిష్ఠూరంగా.

"ఎలా చెబ్తుంది. నువ్వప్పటికి ఉద్యోగస్థుడివీ కావు, మీ ఆర్థిక పరిస్థితీ అంతంత మాత్రమేనని చెప్పనంది. ఓ మాట చెబితే మంచిదేమో అంటే "వద్దు నాన్నా- రవి సంగతి నాకు తెలుసు. ఇప్పుడు ఏ అప్పో చేసి ఆ డబ్బు సమకూర్చినా అది అతని శక్తికి మించినదే అవుతుంది. అతడి మీద ఆధారపడ్డ అతని తల్లిదండ్రులు, చెల్లెళ్ళూ ఇబ్బందుల పాలవుతారు. నేను కష్టాలలో రెండో పెళ్ళి వాడితో వేగుతున్నానంటే తనూ పెళ్ళి మానుకొని బ్రహ్మ చారి జీవితం గడిపినా గడిపేస్తాడు. అదే ఈ విషయా లేవీ చెప్పకుంటే నామీద కోపంతో, పంతంతో కొత్త జీవి తాన్ని ప్రారంభిస్తాడు..కనీసం తనైనా సుఖంగా ఉంటే చాలు అంటూ మా నోళ్ళు నొక్కేసింది" అన్నాడతను వేదనగా.

నిలువునా కదిలిపోయాడు రవితేజ. 'ఆమె తనను మనస్ఫూర్తిగా ప్రేమించినందుకు తనెక్కడున్నా సుఖంగా ఉండాలని కోరుకుంది. తను మాత్రం- ఆమె క్కడ సుఖపడిపోతుందోనని, రకరకాల పనిష్మెంట్లు ఇచ్చాడు. రాక్షసంగా ప్రవర్తించాడు. తన పాపాలకి నిష్కృతి లేదు' అనుకొన్నాడు.

* * *

"ఏంటండీ ఇంత ఆలస్యమైంది" అనడిగిన సరళకు మొత్తం విషయాలన్నీ చెప్పి, ఆమె ఒళ్ళో తల పెట్టుకొని బావురుమన్నాడు రవితేజ. ఆమెంతో ఓదార్చాకగానీ మనిషి కాలేదు.

"ఏవండీ- మిమ్మల్ని నా భర్తగా నాకు ప్రసాదిం చింది ఓ విధంగా సంధ్యే. ఆమెకు నేనెంతో ఋణపడి వుంటానండి. ఆ ఋణం తీర్చుకోవాలంటే ఆమె పెంచు కుంటున్న పిల్లలకు, మనం తల్లీతండ్రులవుదాం. ఆమె వయసేం మించిపోలేదు కదా. మంచి సంబంధం చూసి ఓ ఇంటిదాన్ని చేద్దాం. ఆమె ఇతరుల్ని పెళ్ళి చేసుకోవ డానికి ఇష్టపడకపోతే, మిమ్మల్నే చేసుకొంటా నన్నా-నాకు అభ్యంతరం లేదు.." అంటూ ఇంకా ఏదో అనబోతున్న సరళ నోటికి, తన చేతినడ్డం పెడుతూ "పిల్లలను మనం పెంచుకొందాం- అన్న నీ ప్రపోజల్ బావుంది. మళ్ళీ పెళ్ళి అన్న విషయం బాలేదు" అన్నాడు.

"మరైతే మనం తొందరగా హైదరాబాద్ వెళ్ళిపోదా మండి- మనింట్లో పసిపిల్లల సందడిని ఊహించుకొం టేనే పరమానందంగా ఉంది" అంది సరళ ఉత్సా హంగా.

"నీకన్నా ఎక్కువ తొందర నాకుంది. ముందు ఆమె ట్రాన్స్‌ఫర్‌ని కాన్సిల్ చేయించాలి. ఆమెని క్షమాపణలడ గాలి" అన్నాడు ఉద్వేగంగా రవితేజ.

ఎందుకంటే మంచితనం, మానవత్వం అతనిలో ఇంకా తొణికిసలాడుతూనే ఉన్నయ్. తాత్కాలికంగా వాటిని మబ్బుతెరలు కమ్మినా, ఆ తెరలు నిజం తెలిసి పక్కకు తప్పుకున్నాయ్ మరి.